# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.18.11.2024.

## సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మొదలగు సైబర్ నేరాలను నిరోధించేందుకు చేయు బృహత్తర ప్రణాళికలో బాగంగా బ్యాంకర్లతో సమావేశం

సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్.,గారి పర్యవేక్షణలో డి.సి.పి. గౌతమి షాలి ఐ.పి.ఎస్. గారు, క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్ గారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్లు మరియు వారి సిబ్బందితో కలిసి పోలీస్ కమీషనరేట్ పరిదిలో డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలను అరికట్టి ప్రజలందరిని సైబర్ సిటిజన్స్ గా తయారు చేయాలనే లక్ష్యంతో బృహత్తర ప్రణాలికను సిద్ధం చేయడం జరిగింది. దీనిలో బాగంగా ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నందు కమీషనరేట్ పరిధిలోని ది. 16.11.2024 తేదీన జరిగిన కో-ఆర్డినేషన్ మీటింగ్ కు హాజరు కాలేకపోయిన మిగిలిన బ్యాంకుల అధికారులతో పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డి.సి. పి. తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్. గారు కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ నేపథ్యంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ.... ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిదిలో సైబర్ నేరాలపై ప్రజలలో భారీ ఎత్తున అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చేందుకు వినూత్న పద్ధతిలో ముందుకు పోవడం జరుగుతుందని, ఈ మధ్యకాలంలో అత్యధికంగా సైబర్ నేరగాళ్లు "డిజిటల్ అరెస్ట్" పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా కస్టమర్లను భయబ్రాంతులకు గురి చేసి వారు మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రేమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారు. అపరాద రుసుము చెల్లించమని బెదిరించి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారని, మోసపోతున్న అమాయకులు బ్యాంకు కు వచ్చి వారి సేవింగ్స్ అకౌంట్ నుండి ఇతర రాష్ట్రల కరెంటు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయాలనీ బాంకు అధికారులను అడిగినప్పుడు అటువంటి సందర్భాలలో బ్యాంకు వారు పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవలి వారికి వివరించి తదుపరి పూర్తి వివరాలను సేకరించి పోలీస్ వారికి తెలియజేసినప్పుడు ఇటువంటి నేరాలను నిరోధించడానికి అవకాశం ఉంటుంది. కావున ఈ విషయం లో బ్యాంకర్స్ సహకారం అవసరం అని తెలియజేసారు.

**ఎవరైనా కష్టమర్స్ కంగారుగా వచ్చి అధిక మొత్తంలో ట్రాన్స్ఫర్ చేయు సమయంలో వారిని బ్యాంకు మేనేజర్లు అడగాల్సిన ముఖ్య ప్రశ్నలు**

**ఈ లావాదేవీ వ్యక్తిని మీరు వ్యక్తిగతంగా తెలుసా?**

**డిజిటల్ అరెస్ట్ పేరుతో డబ్బు బదిలీ చేయమని ఒత్తిడి చేశారా?**

**సీబీఐ, కస్టమ్స్, పోలీస్ పేరుతో వీడియో కాల్ వచ్చిందా? అని వారిని పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవలిలో ప్రశ్నలను అడగాలని సూచించారు.**

**ఈ క్రమంలో బ్యాంకు అధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేయడం జరిగింది.**

* అనుమానాస్పద లావాదేవీలను నిలిపి పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వండి.

* బెదిరింపులకు గురైన కస్టమర్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయించండి.

• 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కు కాల్ చేయమని సూచించండి.

* కస్టమర్‌ను సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని కోరండి.

సైబర్ నేరాల నివారణలో బాగంగా త్వరితగతిన విచారణ చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో ఏమైనా సలహాలు ఉంటే తెలియజేయమని, ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు అందరూ బాగస్వాములు కావాలని, ఎటువంటి చర్యలు తీసుకుంటే ఇటువంటి నేరాలు జరుగకుండా నిరోధించగలం అనే విషయంపై నగరం లోని అన్ని బ్యాంకు అధికారులతో కులంకుషంగా చర్చించడం జరిగింది.

భవిష్యత్తులో మరెవ్వరూ ఇలా మోసపోకుండా బ్యాంకు అధికారులు అందరూ పైన తెలిపిన విధంగా పోలీస్ వారితో సమన్వయంగా ఉంటూ ఇటువంటి సైబర్ నేరాలు జరుగకుండా పాటుపడాలని కోరినారు.

అదేవిధంగా ఎవరైనా భాదితులు మీ వద్దకు వచ్చి తన ఎకౌంటు లో తనకు తెలియకుండా డబ్బులు పోయినాయని బ్యాంకుకు వచ్చి చెప్పినప్పుడు వారి డబ్బులు ఏ ఎకౌంటు కు వెళ్ళినాయో వారికి తెలియజేయాలని, మెయిల్ ద్వారా ఏదైనా ఎకౌంటు ఫ్రీజ్ చేసినప్పుడు ఆ డబ్బును వెంటనే రిలీజ్ చేసిన భాదితుడు మరియు దర్యాప్తు అధికారులు చాలా ఆనందంగా ఉంటారని, చాలా మంది లక్షలలో మోసపోతున్నారని, వారిపట్ల

మానవతాదృక్పథంతో వ్యవహరించాలని మరియు వారికి తగిన సలహాలను అందించి పోలీస్ వారికి దర్యాప్తులో సహకరించాలని కోరినారు.

**ప్రజలకు అవగాహన సూచనలు:**

• ప్రభుత్వ సంస్థలు వీడియో కాల్స్ లేదా మెసేజ్‌లు ద్వారా అరెస్టులు చేయవు.

•OTPలు లేదా బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు.

* తెలియని లావాదేవీలు చేయకుండా జాగ్రత్తగా ఉండండి.

•బ్యాంకులు, ప్రజల సహకారం ద్వారా డిజిటల్ అరెస్ట్ మోసాలను నిరోధించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మీ బ్యాంకు మరియు వ్యక్తిగత వివరాలను తెలియని వారు ఎవరితోనూ పంచుకోకండి అని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో క్రైమ్ డి.సి.పి. శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్., సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, నగరంలోని అన్ని బ్యాంకుల నుండి సుమారు 100 అధికారులు పాల్గొన్నారు.

@@@@